సాక్షి
శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు

సోమవారం । 29 । జనవరి । 2024



సోమశిలలో 26.547 టీఎంసీలు

సోమశిల: జలాశయంలో ఆదివారం సాయంత్రానికి 26.547 టీఎంసీల నీరు నిల్వ ఉంది. పెన్నార్ డెల్టాకు 1,850 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు.



బంగారం ధరలు

24 క్యారెట్లు (10 గ్రా)	రూ.64,460
22 క్యారెట్ల ఆర్నమెంట్ (గ్రా)	రూ.5,789
మూడు శాతం జీఎస్టీతో..	రూ.5,963
సవర (8 గ్రాములు)	రూ.47,704

గరిష్టం/కనిష్టం
31.2 /23.4

వాతావరణం

ఆదివారం గాలిలో తేమ 61 శాతం ఉంది. ఉష్ణోగ్రతలు సాధారణ స్థితికి చేరుకున్నాయి. సోమవారం ఎలాంటి మార్పులు ఉండబోవని వాతావరణశాఖ తెలిపింది.

న్యూస్‌రీల్

జాయింట్ కలెక్టర్ బదిలీ

• నూతన జేసీగా ఆదర్శ రాజేంద్రన్



ఆర్.కూర్మనాథ్



ఆదర్శ రాజేంద్రన్

నెల్లూరు(దర్గామిట్ట): రాష్ట్రవ్యాప్తంగా జరిగిన ఐఏఎస్ అధికారుల బదిలీల్లో భాగంగా జాయింట్ కలెక్టర్ రోణంకి కూర్మనాథ్ బదిలీ అయినట్లు ఆదివారం ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఆయన ప్రకృతి విపత్తుల విభాగం డైరెక్టర్‌గా బదిలీ అయ్యారు. నూజివీడు సబ్ కలెక్టర్‌గా ఉన్న ఆదర్శ రాజేంద్రన్ నెల్లూరు జాయింట్ కలెక్టర్‌గా రానున్నారు. సుదీర్ఘ కాలంగా జేసీగా సేవలందించి పలువురు మన్ననలు పొందిన రోణంకి కూర్మనాథ్ వివాదరహితుడిగా, మంచి అధికారిగా పేరు తెచ్చుకున్నారు.

కావేరి సీడ్స్ లైసెన్స్ రద్దు

నెల్లూరు(సెంట్రల్): నెల్లూరులోని కావేరి సీడ్స్ లైసెన్సును రద్దు చేస్తున్నట్లు జిల్లా వ్యవసాయశాఖ అధికారి సత్యవాణి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మనుబోలు, విడవలూరు మండలాల్లోని కొంతమంది రైతులకు విక్రయించిన బీపీటీ–5204 విత్తనాల విషయంలో తేడాలు ఉండడంతో రైతుల ఫిర్యాదుల మేరకు లైసెన్సు రద్దు చేస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ విషయాలపై పూర్తి విచారణ చేస్తామని తెలిపారు.

సోషల్ ఫారెస్ట్ డీఎఫ్‌ఓగా శ్రీనివాసులురెడ్డి



శ్రీనివాసులురెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న రేంజర్లు, సిబ్బంది

నెల్లూరు(బారకాసు): సోషల్ ఫారెస్ట్ రాష్ట్ర కార్యాలయంలో డీఎఫ్‌ఓగా విధులు నిర్వర్తిస్తున్న శ్రీనివాసులురెడ్డిని సామాజిక వన విభాగం నెల్లూరు జిల్లా అటవీ క్షేత్రాధికారిగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు ఆయన ఆదివారం నగరంలోని పొదలకూరు రోడ్డులో ఉన్న సామాజిక వనవిభాగం జిల్లా అటవీ క్షేత్రాధికారి కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా శ్రీనివాసులురెడ్డిని పలువురు రేంజర్లు, సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సామాజిక వనవిభాగం నెల్లూరు, కావలి, ఆత్మకూరు డివిజన్లకు చెందిన రేంజర్లు మాల్యాద్రి, శివకుమార్‌రెడ్డి, రామకృష్ణ, పలువురు సెక్షన్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

వీఆర్ ఎస్సైలకు పోస్టింగ్‌లు

• ముగ్గురు ఎస్సైల బదిలీ

నెల్లూరు(క్రైమ్): జిల్లాలో వీఆర్‌లో ఉన్న 30 మంది ఎస్సైలకు పోస్టింగ్‌లు కల్పించడంతో పాటు బుచ్చిరెడ్డిపాళెం, దర్గామిట్ట పోలీసు స్టేషన్లలో పనిచేస్తున్న ముగ్గురు ఎస్సైలను బదిలీ చేస్తూ ఎస్పీ కె.తిరుమలేశ్వరరెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. బదిలీ అయిన వారు వెంటనే విధుల్లో చేరాలని ఆదేశించారు. జిల్లాలో వీఆర్‌లో ఉన్న ఎం.శివనాంచారయ్యను కృష్ణపట్నం పోర్టుకు, షేక్ రహంతుల్లాను సీసీఎస్‌కు, డి.రామకృష్ణను పొదలకూరుకు, జి.కిరణ్‌బాబును సంతపేటకు, టి.భవానిని వేదాయపాళేనికి, జి.ఏడుకొండలను సీసీఎస్‌కు, ఎన్.నరహరిని దర్గామిట్టకు, డి.కిశోర్‌బాబును నార్త్ ట్రాఫిక్‌కు, వి.సుబ్బారావును నెల్లూరురూరల్‌కు, ఎం.రాజాను విడవలూరుకు, సీహెచ్ చంద్రావతిని నవాబుపేటకు, జి.అరుణజ్యోతిని దర్గామిట్టకు, ఎం.కోటేశ్వరరావును పీసీఆర్‌కు, టి.వెంకటరావును కందుకూరుకు, పి.వెంకటేశ్వర్లును సీసీఎస్‌కు, పి.సుబ్బారావును సీసీఎస్‌కు, టి.పెంచలయ్యను సీసీఎస్‌కు, ఎం.జోజిని నవాబుపేటకు, వీఆర్‌కే మూర్తిని డీసీఆర్‌బీకి, బి.మధుసూదనరావును డీసీఆర్‌బీ, బి.మాణిక్యరావును సీసీఎస్‌కు, ఎం.శ్రీనివాసులును కావలి టూటౌన్‌కు, వి.భాస్కర్‌రావును ఆత్మకూరుకు, పి.జనార్దన్‌రావును డీటీసీకి, కె.నాగేశ్వరరావును సంతపేటకు, వి.రాంబాబును ఉదయగిరికి, ఐ.రమాదేవిని సీసీఎస్‌కు, కె.వెంకటనరసరాజును రాపూరుకు, డీఎస్ విజయకుమార్‌ను సైదాపురం ఎస్సైలుగా నియమించారు. బుచ్చిరెడ్డిపాళెం ఎస్సై బి.మహేంద్రను సీసీఎస్‌కు, దర్గామిట్ట ఎస్సైలు బి.రమేష్‌బాబు, డి.సుబ్రహ్మణ్యంలను డీటీసీకి బదిలీ చేశారు. బదిలీల ప్రక్రియ మాసాంతానికి ముగియనుంది. దీంతో దాదాపు ఎస్సైలు, సీఐల బదిలీలు జిల్లాలో పూర్తవుతుంది.

అతివలకు ఆర్థిక భరోసా

అక్కచెల్లెమ్మల జీవితాల్లో వెలుగులు నిండాలనే ఆకాంక్షతో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారు. అందులో భాగంగా పొదుపు మహిళలు తీసుకున్న రుణాలకు సంబంధించిన నగదును వారి ఖాతాల్లో జమ చేసి రుణమాఫీ చేస్తామని గత ఎన్నికల సమయంలో హామీ ఇచ్చారు. అధికారం చేపట్టినప్పటి నుంచి నాలుగు విడతల్లో లబ్ధిదారుల ఖాతాల్లో నగదు జమ చేసి ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారు. అతివల కుటుంబాలు ఆర్థికంగా నిలదొక్కుకునేలా అండగా నిలిచారు.

- మహిళల సాధికారతే లక్ష్యం
- పొదుపు గ్రూపుల సభ్యుల అభివృద్ధికి 'వైఎస్సార్ ఆసరా' పథకం
- పక్కాగా అమలు చేసిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం
- నాలుగు విడతల్లో లబ్ధిదారుల ఖాతాల్లో నగదు జమ
- తద్వారా గత ప్రభుత్వంలో తీసుకున్న రుణాలు మాఫీ



సమావేశమైన పొదుపు సంఘాల మహిళలు (ఫైల్)

సీఎం చేసిన మేలు మరవను




ఈమె పేరు పి.గోవిందమ్మ. కొండాపురం మండలం రేణుమాల. గ్రామంలోని మీనాక్షి గ్రూపులో సభ్యురాలు. గతంలో ఈమె బ్యాంకు రుణం తీసుకున్నారు. గత ఎన్నికల సమయంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీ మేరకు వైఎస్సార్ ఆసరా పథకం ద్వారా నాలుగు విడతల్లో రూ.40 వేలు జమ అయింది. ఈ నగదుతో పాటు మరికొంత సొంత నగదుతో గేదెలు కొనుగోలు చేసి తద్వారా వచ్చే ఆదాయంతో కుటుంబ ఆర్థిక ఇబ్బందులు తొలిగి సంతోషంగా ఉన్నారు. సీఎం చేసిన మేలు మరవబోనని గోవిందమ్మ చెబుతున్నారు.

జిల్లాలో..

మొత్తం పొదుపు సంఘాలు : 34,422	సభ్యుల సంఖ్య : 3,29,846
వైఎస్సార్ ఆసరా లబ్ధిదారులు - 3,29,846 మంది	నాలుగు విడతల్లో అందజేసిన నగదు - రూ.1074.10 కోట్లు

లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేసిన నగదు

మొదటి విడత : రూ.263.60 కోట్లు	రెండో విడత : రూ.271.84 కోట్లు
మూడో విడత : రూ.268.12 కోట్లు	నాలుగో విడత : రూ.270.54 కోట్లు



ఉదయగిరి: రాష్ట్ర ప్రభుత్వం పొదుపు మహిళల ఆర్థికాభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తోంది. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలతోపాటు వైఎస్సార్ ఆసరా, స్త్రీనిధి, ఉన్నతి తదితర పథకాల ద్వారా మహిళలు సమాజంలో ఉన్నతంగా జీవిస్తున్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గత ఎన్నికల సమయంలో పొదుపు మహిళలకు ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రిగా అధికారం చేపట్టాక పక్కాగా అమలు చేసి వారు ఆర్థికంగా ఎదిగేందుకు బంగారు బాటలు వేశారు. తద్వారా గత నాలుగున్నరేళ్లలో లక్షలాది కుటుంబాలు ఆర్థిక పరిపుష్టి సాధించాయి.

చంద్రబాబు హయాంలో దగా

పొదుపు మహిళల రుణాలను రుణమాఫీ చేస్తానంటూ 2014 ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిన టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు అధికారంలోకి వచ్చాక ఆ హామీ నెరవేర్చకుండా మహిళలకు మొండిచేయి చూపారు. పొదుపు మహిళలు చంద్రబాబు మాటలు నమ్మి బ్యాంకుల్లో తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లించలేకపోవడంతో డిఫాల్టర్లుగా మిగిలారు. దీంతో పొదుపు సంఘాల మహిళలకు టీడీపీ ప్రభుత్వ హయాంలో బ్యాంకుల్లో రుణాలు ఇచ్చే పరిస్థితి లేకుండా పోయింది. చంద్రబాబు చేసిన మోసానికి అక్కచెల్లెమ్మలు అనేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అయితే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పొదుపు సంఘాలకు జీవం పోసింది. మళ్లీ ఆర్థికంగా నిలదొక్కుకునేలా బాటలు చేసింది. సకాలంలో రుణాలు చెల్లించిన సంఘాలకు సున్నా వడ్డీ పథకం అమలు చేస్తూ భరోసా ఇచ్చింది.

జగనన్న చెప్పాడంటే.. చేస్తాడంతే

రాష్ట్ర ప్రజలందరి అభ్యున్నతితోపాటు మహిళల ఆర్థిక సాధికారతే లక్ష్యంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తూ వారికి అన్నివిధాలా అండగా నిలుస్తున్నారు. ప్రజాసంకల్ప యాత్ర సమయంలో 2019 ఏప్రిల్ నాటికి పొదుపు సంఘాల మహిళలు తీసుకున్న రుణాలను నాలుగు విడతల్లో మాఫీ చేస్తానని అప్పట్లో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీని నెరవేరుస్తూ 'వైఎస్సార్ ఆసరా' పథకం ద్వారా పొదుపు మహిళలకు రుణమాఫీని అమలు చేసి అక్కచెల్లెమ్మలకు భరోసా ఇచ్చారు. ఓ వైపు సున్నా వడ్డీ రుణాలు, మరోవైపు రుణమాఫీ అమలు చేసి వారి సంక్షేమానికి తోడ్పడుతున్నారు. అందులో భాగంగా నాలుగు విడతల్లో మొత్తం రూ.1074.10 కోట్లు పొదుపు మహిళల బ్యాంకు ఖాతాల్లో జమ చేశారు. 2024 సార్వత్రిక ఎన్నికలకు రెండు నెలల ముందుగానే పొదుపు మహిళల రుణమాఫీ హామీని పక్కాగా అమలు చేసిన సీఎంగా అందరి ఆదరాభిమానాలు పొందారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు తమ జీవితాల్లో వెలుగులు నింపి సమాజంలో మంచి గుర్తింపును తెచ్చాయంటూ సీఎం జగనన్నకు మహిళలు జేజేలు పలుకుతున్నారు.



'వైఎస్సార్ ఆసరా' పథకం లబ్ధిదారులకు నగదు చెక్కు అందజేస్తున్న వైఎస్సార్‌సీపీ ఉదయగిరి నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి (ఫైల్)

జీవితాలు మెరుగుపడ్డాయి



నేను శ్రీధనలక్ష్మి పొదుపు గ్రూపులో సభ్యురాలిగా ఉన్నాను. సీఎం జగనన్న అందించిన 'వైఎస్సార్ ఆసరా' నగదుతో మా జీవితాలు మెరుగుపడ్డాయి. నాలుగు విడతల్లో రూ.30,740 నా బ్యాంకు ఖాతాలో ప్రభుత్వం జమ చేసింది. నాకు రూ.1,09,000 బ్యాంకు రుణం, రూ.50 వేలు స్త్రీనిధి నగదు అందింది. ఈ మూడింటితో ప్రొవిజన్స్, ఫ్యాన్సీ దుకాణం ఏర్పాటు చేసుకుని ఆనందంగా జీవిస్తున్నా.

– తాళ్ల ధనమ్మ, టీకే పాడు గ్రామం, చేజర్ల మండలం

జగనన్నకే మా మద్దతు



మా గ్రూపు సభ్యులం యర్రబల్లిలోని యూనియన్ బ్యాంకులో రూ.9 లక్షల బ్యాంకు లింకేజీ ద్వారా రుణం తీసుకున్నాం. గత ఎన్నికల సమయంలో జగనన్న ఇచ్చిన హామీ మేరకు 'వైఎస్సార్ ఆసరా' ద్వారా మా బ్యాంకు ఖాతాల్లో రూ.9 లక్షల నగదు జమ అయింది. ఆ నగదుతో మా గ్రూపు సభ్యులందరూ పొట్టేళ్లు, ఆవులు, గేదెలు కొనుగోలు చేసి తద్వారా వచ్చిన ఆదాయంతో కుటుంబ అవసరాలు తీర్చుకుంటున్నారు. సీఎం జగనన్నకు వచ్చే ఎన్నికల్లోనూ మద్దతిస్తాం.

– ఎం.భాగ్యలక్ష్మి, తూర్పుయర్రబల్లి, కొండాపురం మండలం

పేద కుటుంబాల్లో వెలుగులు



రాష్ట్ర ప్రభుత్వం 'వైఎస్సార్ ఆసరా' పథకం ద్వారా పొదుపు మహిళలు తీసుకున్న రుణాలను మాఫీ చేసి పేద మహిళల కుటుంబాల్లో వెలుగులు నింపింది. 2014కు ముందు బ్యాంకుల్లో తీసుకున్న పొదుపు రుణాలకు సంబంధించిన నగదును నాలుగు విడతల్లో లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేసింది. ఈ నగదుతో అనేక మంది మహిళలు చిన్నచిన్న వ్యాపారాలు ప్రారంభించుకుని రోజువారీ ఆదాయం పొందుతున్నారు. గత నాలుగున్నరేళ్లలో ప్రభుత్వ పరంగా మహిళలకు ఎంతో ఆర్థిక లబ్ధి చేకూరింది.

– కాంతారావు, ఏపీఎం, ఉదయగిరి

ఇచ్చిన హామీలు 99 శాతం నెరవేరాయి





పనులు పూర్తయిన సైడు కాలువలు, సీసీ రోడ్లను ప్రారంభిస్తున్న మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీలో చేరిన వారికి కండువాలు కప్పిన మంత్రి కాకాణి

• మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి

ముత్తుకూరు: వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రిగా పదవి చేపట్టాక 99 శాతం నెరవేర్చారని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని కృష్ణపట్నం పంచాయతీలో ఆదివారం పలు అభివృద్ధి పనులను మంత్రి ప్రారంభించారు. సచివాలయం వద్ద పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సభలో మాట్లాడుతూ పింఛన్ నగదును రూ.3 వేలకు పెంచిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. అలాగే దేశంలో ఎక్కడా లేని విధంగా వైఎస్సార్ చేయూత, ఆసరా, రైతుభరోసా, మత్స్యకార భరోసా, విద్యాదీవెన, వసతిదీవెన, వాహనమిత్ర, అమ్మఒడి, ఈబీసీ నేస్తం తదితర పథకాలను పక్కాగా అమలు చేస్తున్నారని తెలిపారు. ఇవికాకుండా ప్రజలు రూ.25 లక్షల విలువ చేసే వైద్యసేవలు పొందేలా ఆరోగ్యశ్రీ అమలు చేస్తున్నారని తెలిపారు.

హామీలు నెరవేర్చని చంద్రబాబు

ఇచ్చిన హామీలను చంద్రబాబు ఏనాడూ నెరవేర్చలేదని మంత్రి కాకాణి గుర్తుచేశారు. ఇంటికో ఉద్యోగం, నిరుద్యోగ భృతి, రుణమాఫీ చేస్తామని 2014లో ఓట్లు వేయించుకొని, అధికారంలోకి రాగానే ప్రజలను మోసం చేశాడని గుర్తుచేశారు. ఆదివారం ఒక్కరోజే కృష్ణపట్నం పంచాయతీలో రూ.4.95 లక్షల వ్యయంతో పూర్తిచేసిన అభివృద్ధి పనులను ప్రారంభించామని తెలిపారు. ఇప్పటి వరకు ఈ పంచాయతీలో రూ.53 కోట్ల విలువ చేసే అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలు అమలు అయ్యాయన్నారు. ఈ సందర్భంగా 200 మంది స్థానికులు టీడీపీని వీడీ వైఎస్సార్‌సీపీలో చేరారు. పార్టీ అధ్యక్షుడు మెట్ట విష్ణువర్ధన్‌రెడ్డి, ఎంపీపీ గండవరం సుగుణ, సర్పంచ్ మోచర్ల వజ్రమ్మ, ఎంపీటీసీ సభ్యుడు కారంచేటి ప్రసాద్‌శర్మ, ఉప సర్పంచ్ రాగాల వెంకటేశ్వర్లు, మండల ఉపాధ్యక్షులు జయలక్ష్మి, చిన్నపరెడ్డి, నాయకులు దువ్వూరు చంద్రశేఖర్‌రెడ్డి, రాగాల వెంకటరత్నం, ఉదయభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

కమనీయం రంగనాథుడి కల్యాణం



శ్రీదేవి భూదేవి సమేత రంగనాథుని కల్యాణం నిర్వహిస్తున్న వేదపండితులు

నెల్లూరు(బృందావనం): దేవదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో గత వారం రోజులుగా నగరంలోని రంగనాయకులపేటలో ఉన్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీతల్పగిరి రంగనాథస్వామి దేవస్థానం పర్యవేక్షణలో జరుగుతున్న ధర్మ ప్రచార వారోత్సవాలు ఆదివారం పరిసమాప్తమయ్యాయి. ధర్మ ప్రచారంలో భాగంగా శ్రీతల్పగిరి రంగనాథస్వామి దేవస్థానం ప్రాంగణంలో శ్రీదేవి భూదేవి సమేత శ్రీతల్పగిరి రంగనాథస్వామి కల్యాణ మహోత్సవం కనులపండువగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్.కామాక్షి బృందం ఆధ్వర్యంలో కోలాటం ప్రదర్శన జరిగింది. కార్యక్రమంలో దేవస్థానం కార్యనిర్వహణాధికారి డబ్బుగుంట వెంకటేశ్వర్లు, ధర్మకర్తల మండలి చైర్మన్ మంచికంటి శ్రీనివాసులు, సభ్యులు పాల్గొన్నారు. భక్తులు విశేషంగా హాజరై స్వామివారిని దర్శించుకున్నారు.

అంతర్జాతీయ విలువిద్య పోటీలకు ఎంపిక



అంతర్జాతీయ పోటీలకు ఎంపికైన మణిదీప్‌రెడ్డి

లింగసముద్రం: అమెరికాలోని లాస్‌వెగాస్‌లో ఫిబ్రవరి 1 నుంచి 4వ తేదీ వరకు జరిగే అంతర్జాతీయ విలువిద్య పోటీలకు లింగసముద్రం మండలం వాకమళ్లవారిపాళెం గ్రామానికి చెందిన గొర్రెపాటి మణిదీప్‌రెడ్డి ఎంపికయ్యాడు. మణిదీప్‌రెడ్డి విజయవాడలోని శాతవాహన డిగ్రీ కాలేజీలో డిగ్రీ చదువుతున్నాడు. విలువిద్య మెగాషూట్‌లో పాల్గొనేందుకు ఆంధ్రప్రదేశ్ నుంచి వెళుతున్న జట్టుకు మణిదీప్‌రెడ్డి ఎంపికయ్యాడు. గత డిసెంబర్‌లో పంజాబ్‌లో జరిగిన ఆలిండియా యూనివర్సిటీ చాంపియన్‌షిప్ పోటీల్లో కృష్ణా యూనివర్సిటీ నుంచి పాల్గొన్నారు. అలాగే ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రం రాయపూర్‌లో జనవరి 4 నుంచి 6వ తేదీ వరకు జరిగిన జాతీయస్థాయి సబ్ జూనియర్ విలువిద్య పోటీల్లో పాల్గొని ఎస్‌ఆర్‌బీటీకి క్వాలిఫై అయ్యాడు. ఈ సందర్భంగా లింగసముద్రంలో జరిగిన కార్యక్రమంలో మణిదీప్‌రెడ్డికి విలువిద్య సామగ్రి బహూకరించి ప్రోత్సహిస్తున్న రామయ్య ఫౌండేషన్ ట్రస్ట్ కందుకూరు చైర్మన్ ఉన్నం నళినీదేవి, హరిబాబు దంపతులకు మణిదీప్‌రెడ్డి తల్లిదండ్రులు విజయభాస్కర్‌రెడ్డి – పార్వతి కృతజ్ఞతలు తెలిపారు.

తైక్వాండోలో మెరిసిన జిల్లా క్రీడాకారులు



తైక్వాండో పోటీల్లో పతకాలు సాధించిన క్రీడాకారులు



ఖేలో ఇండియా తైక్వాండో పోటీలకు ఎంపికైన బాలికలు

కందుకూరు రూరల్: రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీల్లో జిల్లాకు చెందిన క్రీడాకారులు పతకాలు సాధించినట్లు జిల్లా కార్యదర్శి పి.అఖిల్ ఆదివారం తెలిపారు. ఈ నెల 20, 21 తేదీల్లో నంద్యాల పద్మావతి ఇండోర్ స్టేడియంలో జరిగిన రాష్ట్రస్థాయి క్యాడెట్ జూనియర్, సీనియర్ బాలికల తైక్వాండో పోటీల్లో రెండు బంగారు, రెండు సిల్వర్, ఐదు కాంస్య పతకాలు సాధించినట్లు తెలిపారు. సబ్ జూనియర్స్ విభాగంలో బంగారు పతకాలు సాధించిన క్రీడాకారులు ఫిబ్రవరి 1 నుంచి 4వ తేదీ వరకు ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రంలోని రాయపూర్ జిల్లాలో జరిగే జాతీయస్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. అలాగే క్యాడెట్ సీనియర్ విభాగంలో బంగారు, సిల్వర్ పతకాలు సాధించిన క్రీడాకారులు ఫిబ్రవరిలో పుదుచ్చేరిలో జరిగే బాలికల ఖేలో ఇండియా గేమ్స్‌లో పాల్గొంటారని తెలిపారు. పతకాలు సాధించిన క్రీడాకారులను రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాస్టర్ ఎస్‌కే అబ్దుల్ సలాం, జిల్లా అధ్యక్షుడు వి.మనీషాముఖేష్, ప్రత్యేకంగా అభినందించారు. ఇన్‌స్ట్రక్టర్‌గా ఎస్‌కే షాహిద్ వ్యవహరించారు.

రాష్ట్రస్థాయి ఎడ్ల పందేల విజేత పొట్టేపాళెం



ప్రథమ స్థానంలో నిలిచిన పొట్టేపాళెం ఎడ్ల రైతుకు షీల్డు అందజేస్తున్న నిర్వాహకులు

కోవూరు : రాష్ట్రస్థాయి ఎడ్ల పరుగు పోటీల్లో నెల్లూరు రూరల్ మండలం పొట్టేపాళేనికి చెందిన వరసిద్ధి వినాయకస్వామి ఎడ్లు విజేతగా నిలిచాయి. కోవూరు మండలం లేగుంటపాడులో రైతు సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో గనుపాటి తులసీరామ్‌రెడ్డి మెమోరియల్ రాష్ట్రస్థాయి ఎడ్ల పరుగు పోటీలను ఆదివారం నిర్వహించారు. నాబార్డు డీడీఎం రవిసింగ్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. కనుమరుగైపోతున్న ఎడ్ల జాతులను చూసేందుకు పెద్దఎత్తున తరలిరావడం సంతోషకరమన్నారు. అనంతరం ఎడ్ల జాకీలను శాలువాలతో సత్కరించి పోటీలను ప్రారంభించారు.

విజేతలు వీరే..

రాష్ట్రస్థాయి ఎడ్ల పరుగు పోటీల్లో పొట్టేపాళేనికి చెందిన వరసిద్ధి వినాయకస్వామి ఎడ్లు విజేతగా నిలిచాయి. విజేత ఎడ్ల యజమానులకు రూ.25 వేల నగదుతో పాటు షీల్డును గునుపాటి మిత్రారెడ్డి అందజేశారు. గాదెలదిన్నెకు చెందిన ఎం.జనార్దన్ ఎడ్లు ద్వితీయ స్థానంలో నిలవగా, రూ.20 వేల నగదు, షీల్డును ఎడ్ల బండి సంఘం అందజేసింది. యల్లాయపాళేనికి చెందిన శ్రీగంగమ్మ తల్లి ఎడ్లు తృతీయ స్థానంలో నిలవగా, రూ.15 వేల నగదు బహుమతి, షీల్డును బట్టేపాటి వేణు జ్ఞాపకార్థంగా స్నేహితులు అందజేశారు. నాలుగో స్థానాన్ని గంగపట్నంకు చెందిన చాముండేశ్వరీదేవి ఎడ్లు దక్కించుకోగా, రూ.10 వేల నగదు, షీల్డును దువ్వూరు వెంకటేశ్వర్లు అందజేశారు. రంగనాయకులపేటకు చెందిన తల్పగిరి రంగనాథస్వామి ఎడ్లు ఐదో స్థానంలో నిలవగా, రూ.5 వేల నగదు, షీల్డును షేక్ గౌస్ అందజేశారు. ఈ సందర్భంగా మహిళా బ్యాంక్ సీఈఓ గునుపాటి ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ తమ సోదరుడు గునుపాటి తులసీరామిరెడ్డి మెమోరియల్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి ఎడ్ల పరుగు పోటీలను నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో మిత్ర సీడ్స్ అధినేత గునుపాటి మిత్రారెడ్డి, గునుపాటి మనోజ్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు శ్రీనివాసులురెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

'రా.. కదలిరా' సభకు జనం కరువు



చంద్రబాబు మాట్లాడుతుండగా జనం లేక ఖాళీగా ఉన్న కుర్చీలు

నెల్లూరు సిటీ : నెల్లూరు పార్లమెంట్ నియోజకవర్గ స్థాయిలో నెల్లూరు నగరంలో టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు ఆదివారం నిర్వహించిన 'రా.. కదిలిరా' సభ అట్టర్‌ప్లాప్ అయింది. నగరంలోని జాతీయ రహదారి పక్కనే ఎస్‌వీజీఎస్ కళాశాల ప్రాంగణంలో జరిగిన ఈ సభకు చంద్రబాబు మధ్యాహ్నం 12.45 గంటలకు ఆలస్యంగా చేరుకున్నారు. చంద్రబాబు ప్రసంగించే సమయానికి కనీసం వేదిక ముందు 2 వేల మంది కూడా లేని పరిస్థితి. దీంతో కుర్చీలు ఖాళీగా దర్శనమిచ్చాయి. సభను విజయవంతం చేసేందుకు మాజీ మంత్రులు పొంగూరు నారాయణ, సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, వెంకటగిరి ఎమ్మెల్యే ఆనం రామనారాయణరెడ్డి, రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి తదితరులు ఎంత ప్రయత్నించినప్పటికీ ప్రయోజనం లేకపోయింది. ఒక్కొక్కరికి రూ.250 నగదు, పురుషులకు అదనంగా క్వార్టర్ మద్యం బాటిల్ ఇచ్చినా సభకు వచ్చే వారు కరువయ్యారు. వచ్చిన వారికి కనీసం నీడ కోసం టెంట్ కూడా ఏర్పాటు చేయకపోవడంతో ఎండలో తీవ్ర ఇబ్బందులు పడుతూ వెనుదిరిగారు. చంద్రబాబు ప్రసంగాన్ని సైతం ఉన్న ఆ కొద్దిమంది కూడా పట్టించుకోలేదు. సభ జరిగిన తీరును చూస్తే జిల్లా ప్రజలు చంద్రబాబును నమ్మడం లేదని మరోసారి రుజువైంది. దీంతో సభ ముగిసిన తరువాత సభ నిర్వహణపై జిల్లా నాయకులు, నగర, రూరల్ ఇన్‌చార్జిలపై చంద్రబాబునాయుడు ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం.



సభా ప్రాంగణంలో ఎండతీవ్రతకు తాళలేక పోలీసు వాహనం నీడన కూర్చున్న మహిళలు

క్లుప్తంగా

ఆటో దహనం చేశారని ఫిర్యాదు

సోమశిల: తన ఆటోను గుర్తుతెలియని వ్యక్తులు శనివారం అర్ధరాత్రి దహనం చేశారని అనంత సాగరం మండలం వరికుంటపాడుకు చెందిన రామయ్య ఆదివారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. తన ఇంటి ముందు నిలిపి నిద్రకు ఉప క్రమించగా గుర్తుతెలియని వ్యక్తులు దహనం చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ మేరకు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

పెన్నాలో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం



నెల్లూరు(క్రైమ్): పెన్నానదిలో గొబ్బెమ్మల పండగ జరిగే ప్రాంతంలో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహాన్ని స్థానికులు ఆదివారం గుర్తించారు. సంతపేట పోలీసులకు సమాచారం అందించగా, ఎస్సై వేణుగోపాల్ పెన్నానది వద్దకు చేరుకుని పరిశీలించారు. స్థానికుల సహకారంతో మృతదేహాన్ని వెలికితీయించారు. మృతుడు సుమారు 40 నుంచి 45 ఏళ్లలోపు వయసు కలిగి, బన్నీన్, షార్ట్ ధరించి ఉన్నాడు. మృతదేహాన్ని జీజీహెచ్ మార్చురీకి తరలించి ఎస్సై కేసు దర్యాప్తు చేస్తున్నారు. మృతుడి వివరాలు తెలిసిన వారు సంతపేట పోలీసులను సంప్రదించాలని ఎస్సై కోరారు.

జాతీయ స్థాయి పోటీలకు ఎంపికలు



మాట్లాడుతున్న అసోసియేషన్ నాయకులు

కోవూరు: స్థానిక పచ్చిపాల రామనాథమ్మ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో జాతీయస్థాయి స్మాష్ రాకెట్ పోటీలకు రాష్ట్ర స్త్రీ,పురుషుల జట్లను ఆదివారం ఎంపిక చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర స్మాష్ రాకెట్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు దేవిక, సిరాజ్అహ్మద్ మాట్లాడుతూ స్మాష్ రాకెట్ క్రీడను రాజస్థాన్ అసోసియేషన్ 2022లో ప్రారంభించిందన్నారు. రెండు పర్యాయాలు ఆ రాష్ట్రంలోనే పోటీలు జరిగాయన్నారు. మూడో పర్యాయం మార్చి 1, 2, 3 తేదీల్లో హరియాణ రాష్ట్రంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ పోటీలకు రాష్ట్ర జట్లను ఎంపిక చేసినట్లు తెలిపారు. రానున్న విద్యా సంవత్సరం నుంచి స్కూల్ గేమ్స్‌లోనూ ఈ పోటీలు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఫిజికల్ డైరెక్టర్ రమేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

మానసిక దివ్యాంగురాలిపై లైంగికదాడికి యత్నం

లింగసముద్రం: మానసిక దివ్యాంగురాలైన 12 ఏళ్ల బాలికపై ఓ వ్యక్తి లైంగిక దాడికి యత్నించిన ఘటన లింగసముద్రంలో ఆదివారం జరిగింది. గుడ్లూరు సీఐ సుబ్బారావు తెలిపిన వివరాల మేరకు..లింగసముద్రంలో నివాసం ఉంటున్న ఓ వ్యక్తి మానసిక దివ్యాంగురాలైన బాలికకు మాయమాటలు చెప్పి ఇంట్లోకి తీసుకెళ్లి లైంగికదాడికి ప్రయత్నించాడు. బాలిక తప్పించుకుని వచ్చి విషయా న్ని తల్లికి చెప్పంది. బాలిక తల్లి ఆ వ్యక్తిని నిలదీసినా సరైన సమాధానం చెప్పలేదు. దీంతో స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. గుడ్లూరు సీఐ సుబ్బారావు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. బాలిక తల్లి ఫిర్యాదు మేరకు ఫోక్సో కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు. ఆయన వెంట ఇన్‌చార్జి ఎస్సై మహేంద్రనాయక్ ఉన్నారు.

చంద్రబాబు సభకు వెళ్లొస్తుండగా..

- ఆటోను ఢీకొన్న కారు
- 8 మందికి గాయాలు

నెల్లూరు రూరల్: టీడీపీ అధినేత చంద్రబాబు సభకు వెళ్లొస్తుండగా ఆటోను కారు ఢీకొనడంతో 8 మంది గాయపడ్డారు. ఈ ఘటన రూరల్ మండలం దేవరపాళెం సమీపంలోని దొడ్ల డెయిరీ వద్ద ఆదివారం చోటు చేసుకుంది. వివరాలు..నెల్లూరు రూరల్ మండలానికి చెందిన పలువురు నెల్లూరులో ఆదివారం జరిగిన చంద్రబాబు సభకు వెళ్లారు. తిరిగి ఇంటికి ఆటోలో వస్తున్న క్రమంలో దొడ్ల డెయిరీ వద్ద కారు వెనుకగా ఢీకొంది. ఈ ప్రమాదంలో రెండు వాహనాలు అదుపుతప్పి బోల్తాపడ్డాయి. ఆటోలోని 8 మంది గాయపడగా నెల్లూరు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై రూరల్ పోలీసులు విచారణ చేస్తున్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, దేవదాయ-ధర్మదాయ శాఖ
శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానము
పెంచలకోన క్షేత్రము, రాపూరు (మం), శ్రీ పొట్టి శ్రీరాములునెల్లూరు జిల్లా

ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన & సీల్డు టెండరు ప్రకటన తేది. 29.01.2024

శ్రీ పెనుశిల లక్ష్మీ నరసింహస్వామి వారి దేవస్థానం నందు దేవస్థాన నిధులతో మంజూరు కాబడిన అభివృద్ధి పనులు 1.Providing painting to Sri Penusila Lakshmi Narasimha Swamy Vari Temple, Sub temples & Mandapams at Penchalakona, NIT:13/2024, 2.Renovation & improvement works and providing an access road to Ladies and Gents Tolet block at back side of Sri Vari Nilayam at Penchalakona. NIT:14/2024, 3.Construction of Ladies and Gents Toilet Block near Sri Vari Nitya Annadana Bhavanam at Penchalakona. NIT:10/2024 చేపట్టుటకు ఆన్‌లైను ఇ-టెండర్లు కోరబడుచున్నవి. టెండరు ప్రకటన, టెండరు డాక్యుమెంట్ల లభ్యత, మరియు ఇతర వివరములు తేది: 31.01.2024 నుండి https://apeprocurement.gov.in వెబ్‌సైట్ నందు పొందగలరు. మరియు అభివృద్ధి పని "Providing Flooring & Replacing the damaged drainage line of both Archaka Quarters (East & West) belongs to S.P.L.N.S.Temple" పని చేపట్టుటకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. టెండరు షెడ్యూల్స్ ప్రకటన తేది నుండి తేది: 12.02.2024 ఉ.గం.11:00 ని. వరకు ఇవ్వబడును. సీల్డు టెండర్లు స్వీకరణకు ఆఖరు తేది: 12.02.2024 ఉ.గం.12.00 ని. వరకు మాత్రమే. తదుపరి వివరములు కార్యాలయ పని వేళలలో తెలుసుకొనవచ్చును. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు : 08621-221604 & GMail: eo.penchalakona@gmail.com

సం/- కోవూరు జనార్ధన రెడ్డి
సహాయ కమీషనరు & కార్యనిర్వహణాధికారి



మత్తుతో భవిత చిత్తు

భావిపౌరులు మత్తుకు బానిసలై బతుకును చేజేతులా పాడుజేసుకుంటున్నారు. బడికెళ్లే వయసులోనే మత్తులో చిత్తుగా మగ్గిపోతున్నారు. మద్యం, గంజాయి వంటి మత్తు పదార్థాలకు క్రమేపీ అలవాటుపడుతున్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలపై చూపించే అతి గారాబం కూడా దీనికి కొంతవరకు కారణమని తెలుస్తోంది.

విద్యార్థులే లక్ష్యంగా మత్తు పదార్థాల సరఫరా

- చాపకింద నీరులా సాగుతున్న వ్యవహారం
- ప్రభుత్వ కన్నుగప్పి రహస్యంగా గంజాయి విక్రయాలు



సాక్షి, నెల్లూరు డెస్క్: మత్తు, మాదకద్రవ్యాల విష సంస్కృతి జిల్లాకు పాకుతోంది. కొందరు ఇతర రాష్ట్రాల నుంచి కొకైన్, కిటోమైన్, హెరాయిన్ తదితరాలను దిగుమతి చేసుకుని విద్యార్థులు, యువతకు అలవాటు చేస్తున్నారు. ఇటీవల నెల్లూరు ధనలక్ష్మీపురంలో ఏకంగా మత్తుపదార్థాల తయారీ కేంద్రంపై పోలీసులు దాడిచేసి రూ.15 లక్షల విలువ చేసే మత్తు పౌడర్‌ను స్వాధీనం చేసుకుని నిందితులను అరెస్ట్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలోని హైదరాబాద్ ఎస్ఆర్ నగర్‌లోని ఓ సర్వీస్ అపార్ట్‌మెంట్‌లో బర్త్‌డే రేవ్ పార్టీపై అక్కడి పోలీసులు దాడిచేయగా నిందితుల్లో కొంతమంది నెల్లూరీయులు ఉండటం విశేషం.

జిల్లాలో దేశ, విదేశీయ (నైజీరియన్, సూడాన్ తదితర దేశాలకు చెందిన) విద్యార్థులు కొందరు జిల్లాలో ఉంటూ వివిధ ప్రొఫెషనల్ కోర్సులు అభ్యసిస్తున్నారు. విదేశీయులతో పాటు స్వదేశీయులు సైతం మత్తుకు మెల్లగా అలవాటు పడుతున్నారు. తొలుత గంజాయి ఆపై డ్రగ్స్ సేవిస్తూ బానిసలుగా మారి అనారోగ్యం పాలవుతున్నారు.

యువత, విద్యార్థులే లక్ష్యంగా..

మాదక ద్రవ్యాల ముఠాలు యువత, విద్యార్థులే లక్ష్యంగా పనిచేస్తున్నాయి. జిల్లాలోని కొందరు గంజాయి విక్రేతలు వాటిని ప్యాకెట్లుగా తయారు చేసి యువత, విద్యార్థులకు విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారు. గంజాయి మత్తుకు అలవాటుపడిన వారు మత్తుచాలక డ్రగ్స్ వైపు మళ్లుతున్నారు. వారి బలహీనతలను ఆసరాగా చేసుకున్న మాఫియా డ్రగ్స్‌ను మిల్లీ గ్రాము, గ్రాము లెక్కన వేలాది రూపాయలకు విక్రయించి సొమ్ము చేసుకుంటోంది.

పాఠశాలల్లో ఉపాధ్యాయుల పర్యవేక్షణ ఏదీ?

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తీసుకువచ్చారు. ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ తరహా చదువులకు శ్రీకారం చుట్టారు. ఓ వైపు ప్రభుత్వ విద్యార్థులకు ఉచితంగా యూనిఫాంతోపాటు విద్యాకానుకలను అందిస్తున్నారు. అమ్మఒడి పథకాన్ని అమలు చేస్తూ ప్రభుత్వ రంగ విద్యను ప్రోత్సహిస్తున్నారు. పాడుబడిన బడులను కార్పొరేట్ తరహాలో అభివృద్ధి చేస్తున్నారు. అయితే కొందరు ఉపాధ్యాయులు బాధ్యతారాహిత్యంగా పని చేస్తున్నారు. తరగతి గదిలో విద్యార్థుల ప్రవర్తన ఎలా ఉంది..పాఠశాలకు వచ్చాక వారేం చేస్తున్నారో పర్యవేక్షించకపోవడంతో విద్యార్థులు మత్తు వలలో చిక్కుకుంటున్నారు. ఇంటి వద్ద పిల్లల ప్రవర్తనపై కూడా తల్లిదండ్రుల పర్యవేక్షణ లోపిస్తోంది.

ప్రభుత్వం ఉక్కుపాదం

రాష్ట్రంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మత్తు, మాదక ద్రవ్యాల వినియోగం, తయారీపై ఉక్కుపాదం మోపేందుకు చర్యలు చేపట్టింది. అందులో భాగంగా స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో (ఎస్ఈబీ)ని ఏర్పాటు చేసింది. ఎస్ఈబీ ప్రజల భాగస్వామ్యంతో నిఘా వ్యవస్థను ఏర్పాటు చేసుకుని మత్తు, మాదక ద్రవ్యాల వినియోగంపై స్థానిక పోలీసులతో కలిసి దాడులు ముమ్మరం చేసింది. పెద్ద ఎత్తున నిందితులను అరెస్ట్‌చేసి కటకటాల వెనక్కి పంపుతోంది.

అదుపుతప్పి కాలువలోకి దూసుకెళ్లిన బైక్

- ఒకరి మృతి, మరొకరికి తీవ్ర గాయాలు



ముజావుద్దీన్ మృతదేహం

కొడవలూరు: బైక్ అదుపు తప్పి కాలువలోకి దూసుకెళ్లడంతో ఒకరు మృతి చెందగా, మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటన మండలంలోని టపాతోపు వద్ద శనివారం రాత్రి చోటు చేసుకుంది. పోలీసుల వివరాల మేరకు..నార్తురాజుపాళేనికి చెందిన షేక్ ముజావుద్దీన్(34) సెంట్రింగ్, యల్లాయపాళేనికి చెందిన షేక్ జాఫర్ బేల్దారి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. వీరిద్దరూ వృత్తిరీత్యా బాగా పరిచయస్తులు. ఓ పని నిమిత్తమై ఇద్దరూ కలిసి బైక్‌పై కొడవలూరు వైపు శనివారం రాత్రి బయలుదేరారు. బైక్‌ను ముజావుద్దీన్ నడుపుతుండగా, వెనుక జాఫర్ కూర్చుని ఉన్నాడు. టపాతోపు అండర్ బ్రిడ్జి నుంచి కొడవలూరు వైపు వెళ్తుండగా టపాతోపు దాటగానే బైక్ అదుపు తప్పి ఈస్ట్రన్ చానల్ ముందు రోడ్డుకు ఎడమ వైపునున్న సాగునీటి కాలువలోకి దూసుకెళ్లింది. కాలువ బాగా లోతుగా ఉండడంతో ఇద్దరూ తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు గుర్తించి 108కు సమాచారం అందించారు. 108 సిబ్బంది హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రులను నెల్లూరు ప్రభుత్వాస్పత్రికి తరలిస్తుండగా మార్గం మధ్యలో ముజావుద్దీన్ మృతి చెందాడు. జాఫర్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఏఎస్సై గంధం ప్రసాద్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మెరుగైన విద్యుత్ అందించడమే లక్ష్యం

- ఎంపీ ఆదాల ప్రభాకర్‌రెడ్డి



నూతన సబ్‌స్టేషన్‌ను ప్రారంభిస్తున్న ఎంపీ ఆదాల ప్రభాకర్‌రెడ్డి

నెల్లూరు రూరల్: రూరల్ నియోజకవర్గ పరిధిలోని రైతులు, ప్రజలకు మెరుగైన విద్యుత్ అందించడమే తన లక్ష్యమని రూరల్ నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త, ఎంపీ ఆదాల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. రూరల్ నియోజకవర్గ పరిధిలోని ఒకటో డివిజన్ కోడూరుపాడులో రూ.2.60 కోట్లతో నిర్మించిన విద్యుత్ సబ్‌స్టేషన్‌ను ఆదివారం రాత్రి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ప్రజలు, రైతులు విద్యుత్ సమస్యలతో అనేక ఇబ్బందులు పడుతుండేవారన్నారు. వైఎస్సార్‌సీపీ పాలనలో వాటికి చరమగీతం పాడడం జరిగిందన్నారు. ప్రజావసరాలకు అనుగుణంగా విద్యుత్ సబ్‌స్టేషన్లు నిర్మించడంతో పాటు ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. అందులో భాగంగా కోడూరుపాడులో త్వరితగతిన సబ్‌స్టేషన్ నిర్మాణం పూర్తి చేసి ప్రారంభించడం ఎంతో సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో విజయ డెయిరీ చైర్మన్ రంగారెడ్డి, మాజీ కార్పొరేటర్ లేబూరు పరమేశ్వరరెడ్డి, కోడూరు కమలాకర్‌రెడ్డి, స్థానిక కార్పొరేటర్ నాగరాజు, రైల్వేబోర్డు మెంబర్ స్వర్ణా వెంకయ్య, ఏఎంసీ చైర్మన్ కోటేశ్వరరెడ్డి, వైస్‌చైర్మన్ ఒట్టూరు సుధాకర్, మర్రిపాడు జెడ్పీటీసీ మల్లు సుధాకర్‌రెడ్డి, నాయకులు పాలకీర్తి రవి, సూరి, జీవన్‌ప్రసాద్ పాల్గొన్నారు.

నిమ్మ ధరలు (కిలో)



పెద్దవి	రూ.44
సన్నవి	రూ.35
పండ్లు	రూ.20

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్ ధరలు



బ్రాయిలర్ (లైవ్)	130	బ్రాయిలర్ స్కిన్‌లెస్	260
లేయర్ (లైవ్)	85		
బ్రాయిలర్ చికెన్	230	లేయర్ చికెన్	145

కాంగ్రెస్‌కు మద్దతిస్తే ఆంధ్రా ద్రోహులే



విలేకరులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి

- ఆత్మకూరు ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి

ఆత్మకూరు : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అసంబద్ధంగా చీల్చిన కాంగ్రెస్ పార్టీకి మద్దతిచ్చేవారు ఆంధ్రా ద్రోహులేనని, ప్రత్యేక హోదా ఇవ్వకుండానే మోసం చేసిన కాంగ్రెస్ పార్టీని రాష్ట్ర ప్రజలు ఆదరించరని ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన ఉదయగిరి నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డితో కలిసి ఆత్మకూరు–వింజమూరు రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. రెండుసార్లు రాష్ట్రంలో, కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి కారణమైన దివంగత సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి పేరును ఎఫ్ఐఆర్‌లో నమోదు చేయడం దారుణమని అలాంటి పార్టీలో చేరడం వైఎస్సార్ కుమార్తె షర్మిలకు సరికాదన్నారు. రాష్ట్ర ప్రజల ఆదరణ పొందిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిని లక్ష్యంగా చేసుకుని షర్మిల విమర్శలు చేయడాన్ని ఎమ్మెల్యే తప్పుపట్టారు. టీడీపీకి మేలు చేసేందుకే ఆమె కాంగ్రెస్ తరపున ప్రచారం నిర్వహిస్తుందేమోనని ఆయన అనుమానం వ్యక్తం చేశారు. వైఎస్సార్ మరణానంతరం ఆయన బిడ్డలపై కేసులు నమోదు చేసి ఇబ్బందులకు గురిచేసిన కాంగ్రెస్ పార్టీని వైఎస్సార్‌సీపీ అభిమానులు, రాష్ట్ర ప్రజలు ఛీకొడుతున్నారన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి మనుగడ లేదన్నారు. సీఎం వైఎస్ జగన్ ప్రజాదరణ కోల్పోయారని విమర్శించే ప్రతిపక్షాలకు ఆయన సభలకు హాజరయ్యే భారీ జనసందోహమే సమాధానమన్నారు. రాబోయే ఎన్నికల్లో ముఖ్యమంత్రి చెప్పినట్లుగా 175కు 175 సీట్లు తామే గెలిచి తీరుతామని ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

జగనన్న అందరివాడు

- కావలి ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి



దుండిగంలో నూతన సచివాలయ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రామిరెడ్డి

కావలి: 'టీడీపీ హయాంలో జన్మభూమి కమిటీల సిఫార్సుల మేరకు కొందరికే సంక్షేమ పథకాలు దక్కేవి. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అర్హులైన వారిని వెతికి మరీ సంక్షేమ పథకాలు అందజేస్తూ చంద్రబాబులా కొందరివాడ్ని కాదని, అందరి వాడినని ప్రజలతో శభాష్ అనిపించుకుంటున్నారు' అని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి అన్నారు. దగదర్తి మండలం దుండిగంలో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయ భవనాన్ని ఆదివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విలేకరులతో మాట్లాడారు. వైఎస్సార్‌సీపీ నాలుగున్నరేళ్ల పాలనలో జరిగిన సంక్షేమం స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఇప్పటి వరకు రాష్ట్రంలో జరగలేదన్నారు. రాబోయే ఎన్నికల్లో ప్రభుత్వం చేస్తున్న మేలును ప్రజలు గుర్తుంచుకుని ఆశీర్వదించాలన్నారు. ఏ చిన్న తేడా జరిగినా పేదలకు జరుగుతున్న మంచి శాశ్వతంగా దూరమైపోతుందన్నారు. మీడియాను మేనేజ్ చేస్తే సరిపోతుందని కొన్ని రాజకీయ పార్టీలు భావిస్తూ రాష్ట్రంలో ఏమీ జరగడం లేదని ప్రచారం చేస్తున్నాయని మండిపడ్డారు. ప్రభుత్వం చేస్తున్న మంచి పనులకు ప్రచారం అవసరం లేదని, ప్రజలకు నిజాలు తెలుసుననే నమ్మకంతో జగనన్న ఉన్నారని తెలిపారు. ఎన్నికల వేళ కొన్ని పత్రికలు, టీవీలు అసత్య ప్రచారాలతో ప్రజలను మభ్యపెట్టాలని చూస్తున్నాయన్నాయన్నారు. అవన్నీ ఒక వర్గానికి కొమ్ముకాసేవేనని, వాటిని నమ్మకుండా మీ గ్రామాల్లో మీ కళ్ల ముందర మీకు కనిపిస్తున్న అభివృద్ధి, మీకు జరిగిన మంచిని చూడాలని కోరారు. ఐదేళ్ల పాలనలో మీకు మంచి జరిగితేనే ఓటేయండని, మంచి ప్రభుత్వం గురించి పదిమందికి చెప్పండని అడుగుతున్న దమ్మున్న నాయకుడు జగనన్న అని తెలిపారు.

కోడిపందేల స్థావరంపై దాడి

నెల్లూరు రూరల్: రూరల్ మండలం సౌత్‌రాజుపాళెంలో నిర్వహిస్తున్న కోడిపందేల స్థావరంపై రూరల్ సీఐ సుబ్బారావు ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది ఆదివారం దాడులు చేశారు. ఇద్దరు జూదరులతో పాటు ఓ పందెం కోడిని అదుపులోకి తీసుకున్నారు. రూరల్ పోలీసు స్టేషన్‌కు తరలించారు. కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపరచనున్నట్లు పోలీసులు తెలిపారు.

సాక్షి క్లాసిఫైడ్స్

EDUCATION

■ఉచిత శిక్షణ మరియు ఉపాధి అవకాశాలు గ్రామీణ నిరుద్యోగ యువతి యువకులకు నాలుగు నెలల కాల వ్యవధిలో కంప్యూటర్ హార్డ్‌వేర్, ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్, కోర్సులలో ఉచిత శిక్షణ, భోజన వసతి సదుపాయం, కేంద్ర ప్రభుత్వంచే గుర్తించబడిన సర్టిఫికెట్, అర్హతను బట్టి ఉపాధి అవకాశాలు కల్పించబడును. Nihar Skill Education, Kadapa. Ph: 9063082227, 9966448807 [C-1249531]

DIRECT FINAL YEAR

■Last Chance: 10th, Inter, Direct Degree (Disc), BA, B.Com, B.Sc, BBA, BCA, BMLT, DMLT,B.Tech,Diploma,MA,M.Com,M.Sc, MBA,MCA Regular/lateral entry.9381287629 [T-4875]

REAL ESTATE

LAND FOR SALE

■ధనలక్ష్మీపురం కాకుపల్లి సెంటర్ నుండి 2 km దూరంలో 25 సెంట్లు భూమి అమ్మబడును. (With Farm House) వివరాలకు సంప్రదించండి. : 70362 31356. [NA-23092]

PLOT FOR SALE

■మనుబోలు ఊరిలో హైవేకి 200 అంకణాల పడమర ఫేసింగ్ కల్గిన కమర్షియల్ ఓపెన్ ప్లాటు అమ్మబడును. అంకణం ధర : 1లక్ష. సంప్రదించండి: 99499 21853, 63037 24464. [NA-23089]

■నెల్లూరు ముత్తుకూరు రోడ్డుకి అతి దగ్గరగా నుడా అప్రూవ్ కల్గిన ఓపెన్ ప్లాట్స్ తక్కువ ధరకే, స్పాట్ రిజిస్ట్రేషన్, బ్యాంక్ లోన్ సౌకర్యం కలదు. సంప్రదించండి: 94400 46140, 91214 59131. [NA-23085]

■మా దగ్గర కొన్న ప్లాట్లు కేవలం 4సం॥లలో డబుల్ రేటుకు అమ్మించబడును. నారాయణరెడ్డిపేటలో NUDAప్లాట్ అం॥ 1.20వేలు, ధనలక్ష్మీపురంలో DTCP ప్లాట్ అం॥ 95వేలు, నరుకూరులో DTCPప్లాట్ అం॥70వేలు, నరసింహకొండలో ప్లాట్ అం॥40-60వేలు.6281411178,9121452347. [NA-6218]

TO-LET

■Fully Furnished 1250 Sqft Space Available For Rent in Brundavanam, Nellore. Sutabul for Clinics / Office. Contact: 99593 66677, 80749 91375. [NA-6223]

■నెల్లూరు RTC దగ్గర, సోనోవిజన్ షోరూం ఎదురుగా 1బెడ్‌రూం, పెద్దహాలు, కిచెన్ గల ఇల్లు బాడుగకు కలదు. సంప్రదించండి: 94900 14745, 63056 42453. [NA-10443]

SERVICES

■A to Z సెకండ్ హ్యాండ్ వస్తువులు మరియు గృహోపకరణాలు కొనబడును మరియు అమ్మబడును. వివరాలకు సంప్రదించండి: 80191 93080, 96183 10239, 82977 83977. [NA-23100]

WANTED

■Wanted Female Telecallers. Qualification : 10th, Work from home. Salary 8k to 15. Contact : 93819 69226. [NA-6217]

■Wanted Lady Teachers in English and Biology for High School. Contact: 90000 55135. [NA-23090]

■Wanted Computer Operators Qlf: B.Tech / MCA, Sal: 15K. Timings : 8:30AM to 5PM, Year of Passed Out : 2020/2021/2022/2023. Contact : 79954 02877. [N-1238087]

■Wanted Female Telecallers for General Insurance Qlf: Inter & Above, Salary : 10K + Inc. Add : Opp. Sai Baba Temple, Nippo Centre,NLR.Ph: 9043081466, 9505613274. [NA-6222]

PASSPORT LOST

I, VANGAVARUGU DAMODAR REDDY, S/o. VANGAVARUGU SANJEEV REDDY Residing of H.No.5-27, South Street, Chejarla Mandal, SPSR Nellore Dt. AP. I have Lost My Passport bearing No. P3569439 While I was going to My House to Bus stand Centre Chejarla on 12/01/24. If Anyone found please informe at the above address.

■Wanted Computer Operators Female Qlf: Degree Freshers. Time : 9:30AM to 6:30PM. Location : Nellore town Only. Contact: 72888 03402. 79818 01911. [NA-6220]

■Kredas Infra Solutions India Pvt Ltd, Nellore. 1.Civil Engineer : Diploma/ B.Tech, 2.Business Executive: Inter/ Degree. Mobile : 90108 81819. [N-1238079]

■Wanted Female Telecallers for Banking Process. Nellore. Fixed Salary : 10,000 to 12,500. No Targets. Contact Number :91333 13939. [N-1249405]

■Paparao High School, K.Uppalapadu, Prakasam Dt. Wanted High School Hindi Teacher & Wardans. Free Food & Accommeda tion. Good Salary ✆ 7019326579, 8008622210 [O-192156]

■నెల్లూరు, పొదలకూరు నందు గల కిసాన్‌క్రాఫ్ట్ కంపెనీలో పని చేయుటకు డ్రైవర్లు (లైసెన్స్‌డ్) మరియు ఆఫీస్‌బాయ్ కావలెను. వివరాలకు సంప్రదించండి. సెల్ : 89781 36062. [N-1238184]

■రాజ్ రిఫ్రిజిరేటర్స్, వత్తేఖానాపేట షోరూమ్‌లో పని చేయుటకు AC బ్రాండ్స్ డిమాన్‌స్ట్రేటర్స్, బిల్లింగ్ అసిస్టెంట్స్ కావలెను. వివరములకు సంప్రదించండి: 99666 72833. [NA-450]

■నెల్లూరు రామలింగాపురం షైన్సైన్ ప్లాజా అరవింద్ స్టోర్స్ బట్టల షాపులో పని చేయుటకు మేల్ హెల్పర్స్ కావలెను. జీతం: 12000/-. సంప్రదించండి.0861-2343343, 8790606068. [NA-9]

■నెల్లూరు,బృందావనం సెంటర్‌లోని ఫ్లెక్స్ ప్రింటింగ్‌లో పని చేయుటకు హెల్పర్స్ & DTP ఆపరేటర్స్ తెలుగు, ఇంగ్లీష్ టైపింగ్ వచ్చిన వారికి ప్రాధాన్యత.సంప్ర:9502960270,9032055427. [NA-10445]

■మా హాస్పిటల్ నందు పని చేయుటకు ఇద్దరు అమ్మాయిలు, ఇద్దరు అబ్బాయిలు కావలెను. అమ్మాయిలకు వసతి సౌకర్యం కలదు. Qlf: 10th or Inter. సంప్ర: 95059 90009. [N-1249412]

■నెల్లూరులోని మా ఆఫీసులో సంవత్సరం పాడవున పని చేయుటకు పర్మినెంట్ లేడీ టెలికాలర్స్ కావలెను. అర్హత: డిగ్రీ, MBA. 10000 + ఇన్సెంటివ్. సంప్ర: 94407 42621. [NA-6221]

■Fitness Life GYM లో పని చేయుటకు లేడీ రిసెప్షనిస్ట్ కావలెను. KVR పెట్రోల్ బంక్ దగ్గర, Tanishq Gold Shop పైన, నెల్లూరు. జీతం: 10 to 15K. సంప్ర: 95818 86603, 82475 44679. [NA-10446]

■ప్రకృతి ఆయుర్వేద నిలయంకు ప్రచార నిమిత్తం మా వెహికల్‌కి మంచి అనుభవం గల డ్రైవర్ మరియు వర్కర్స్ (M/F) కావలెను. అడ్రస్ : 5వ వీధి, హరనాథపురం, నెల్లూరు. [N-785378]

■నెల్లూరు బోసుబొమ్మ దగ్గర గల RKT పెట్రోలు బంకులో పని చేయుటకు యువతి/ యువకులు & నైట్ డ్యూటీకి యువకులు కావలెను. వివరాలకు సంప్ర: 95501 89885. [NA-6215]

■నెల్లూరులో SVS Supranavi Edu. Services కి అనుభవం గల లేడీ టెలికాలర్స్ కావలెను. Qlf: Any Degree / B.Tech / MBA. జీతం : 10K. సంప్రదించండి: 8019333333, 9299000033. [NA-10433]

■సెక్యూరిటీగార్డ్స్ కావలెను. 12గం॥ల డ్యూటీ. జీతం: 12,000/-. 45సం॥ల లోపు వయస్సు ఉండాలి. వివరములకు సంప్రదించండి: 72880 04466, 72880 04477. [NA-11631]

■లేడీ కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. వేదాయపాళెం, నెల్లూరు. Qlf : B.Com, B.Tech, Any Degree,MS-Office,English Must కావలెను. సంప్రదించండి:7288004466, 7288004477. [NA-11632]

■విజయ కేర్ హాస్పిటల్, నెల్లూరు నందు పని చేయుటకు నర్సులు(ANM, GNM, Experience, Training), PRO కావలెను. నేరుగా సంప్రదించవలెను. సెల్: 99894 33567. [NA-11633]

■HDFC Bank Group నందు (Salary) పని చేయుటకు ఉద్యోగ – ఉపాధి అవకాశములు కొరకు మండలాల వారీగా (M/F) కావలెను. (పార్ట్/ఫుల్ టైం). సంప్ర: 96768 64933. [NA-6216]

■రాజపాలెం (ఓజివి సర్కిల్) నందు ప్ర॥ కంపెనీల్లో సెక్యూరిటీ గార్డ్సు, సె॥సూపర్‌వైజర్స్ కావలెను. జీ॥ 10 to 15 వేలు రూం+భోజనం, రాజ్ సెక్యూరిటీ, దేవిచౌక్, రాజమండ్రి. ✆ : 93922 69369 & 63032 24090 [R-320]

■హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్ /నర్సులు కావలెను. ఫ్రీ వసతి + భోజనం. జీ. 18 K. ఫోన్: 9640258899 / 9640468899. [H-787876]

■కన్సల్టెన్సీ కాదు VIP ఇంట్లో పెద్దవాళ్ళని చూసుకోవడానికి స్త్రీలు/పురుషులు ఆయా, నర్సులు, వంటచేయువారు, RMP & డాక్టర్స్ కావలెను. జీ: 15000 - 40000, ఫ్రీ రూమ్+భోజనం, HYD, ఫోన్: 7993583999. [HA-1161]

■నెల్లూరు,హరనాథపురం మెయిన్‌రోడ్డులో AMR పెట్రోల్ బంకు నందు నైట్‌షిఫ్ట్‌లో పని చేయుటకు యువకులు మరియు టూ వీలర్ ఇంజిన్ ఆయిల్ మార్చుటకు మెకానిక్ కావలెను. సంప్రదించండి: 89852 64143, 94947 97343. [NA-6211]

■సూళ్లూరుపేట ప్రముఖ కాఫీ పరిశ్రమ నందు ప్యాకింగ్ లో పనిచేయుటకు 35సం.లోపు గల ఆడవారు కావలెను. హౌస్ కీపింగ్ లో పని చేయుటకు ఆడ/మగవారు, ఆఫీస్ బాయ్స్ కావలెను. 81427 61777, 92980 11777 [B-1255239]

■1. నెల్లూరు సిటీలో ప్రముఖ సంస్థ నందు పని చేయుటకు 40సం॥లలోపు (జంట్స్) స్టాఫ్ కావలెను. 2). మార్కెటింగ్ స్టాఫ్ 10 మంది, 3)అకౌంటెంట్స్-5మంది, 4)స్టాఫ్‌అసిస్టెంట్స్ -5 మంది. Time : 9.00AM to 8.00PM. సంప్రదించండి: 94942 88807. [NA- 23099]

■ MTB LIFTS SERVICE PVT LTD, కంపెనీ నందు పనిచేయడానికి Sales Staff (Male), లిఫ్ట్ సర్వీస్ స్టాఫ్ (Male), స్టోర్ ఇంచార్జ్ (Femle) కావలెను. Qualification: 10th, Inter, Degree and Diploma, Two Wheeler Compulsary for Male Staff, Contact: 7032134777. [C-777478]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజు ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ప్రతి రోజు క్లాసిఫైడ్స్ సాయంత్రం 3 గంటల వరకు మాత్రమే తీసుకొనబడును. ఆ పైన పంపిన ప్రకటనలు ప్రచురించబడవు.